# సంసారజ్ఞానం

— ఎం.వి.బి. వినాయకశర్మ



అనసూయని పెళ్ళి చేసుకోవడంలో నేనేం హీరోయిజాన్ని ప్రదర్శించానని చెప్పకోను. సంగీతరావు ఇంటికి వెళ్ళినప్పుడు రెండు మూడుసార్లు చూశానా అమ్మాయిని, అప్పుడు నాకే ఆలోచనలూ లేవు. ఒకరోజు సంగీతరావు-

"మా ఫాదర్ మా సిస్టర్‌ని నీకు ఆఫర్ చేయమన్నాడు, నీకు ఇష్టమైతే మీ పెద్దవాళ్ళతో మాట్లాడదాం అనుకున్నాం. అఫ్‌కోర్స్ నీకు ఆ ఐడియా లేకపోతే అక్కడదాకా వెళ్ళడం అనవసరంకదా! నీ కిష్టం లేకపోతే... నో ప్రోబ్లమ్ టేకిట్ ఈజీ" అన్నాడు.

నాకు లీలగా గుర్తున్న ఆమె రూపాన్ని అనేకమంది పెళ్ళికూతుర్లతో పోల్చి చూడడానికి ప్రయత్నించాను. ఎందుకైనా మంచిదని

"నేనెప్పుడూ అంత పరిశీలనగా చూడలేదు. అయినా మా అమ్మావాళ్ళు కూడా చూడాలి కదా!" అన్నాను.

పద్ధతి ప్రకారం జరిగిన పెళ్ళి చూపులకి నాతో పాటు మా అమ్మ, మా చెల్లెలూ కూడా వచ్చారు. అలంకరించుకొని పొందిగ్గా కూర్చున్న అనసూయలో నాకే లోపం కనిపించలేదు.

"పిల్ల ఏదో వుంది కొంచెం ఛాయ తక్కువ. అయినా వీళ్ళ పరిస్థితేమిటో" అంది అమ్మ నాతో రహస్యంగా, వాళ్ళ ఇంటి నుంచి బయటికి వస్తూ. మర్నాడు ఆఫీస్ నుంచి వచ్చాక

"వాళ్ళొచ్చార్రా. పది వేలకన్నా పెట్టలేరట. మాట్లాడే మగవాళ్ళు లేరని అలుసు కాబోలు. గుంటూరు వాళ్ళు పదిహేను యిస్తామన్నారు ఎల్లుండి వెళ్ళి పిల్లని చూసొద్దాం" అంది.

"అమ్మా ఇప్పటికెన్నో సంబంధాలు చూశాం. ఈ మాత్రం పిల్ల ఎక్కడుంది చెప్ప" అన్నాను.

"అబ్బో! ఈవిడేమంత రంభ నాయనా?"

"సరే నీ యిష్టం. గుంటూరు వెళ్దాం పద" ఆవిడతో గొడవపడ్డం నాకిష్టంలేదు. అయితే మావయ్య రంగంలోకి దిగడంతో పరిస్థితి మారింది. మావయ్య పన్నెండు వేలకి సెటిల్ చేశాడు.

అమ్మ గునుస్తూనే వుంది పెళ్ళి జరుగుతున్నంతసేపూ వాళ్ళు కనీసం పదిసార్లయినా అమ్మని బతిమిలాడడం నేను గమనించాను.

పెద్ద ఆర్భాటాలేవీ లేకుండా అనసూయ మా యింటికొచ్చింది. అమ్మ నోరు మంచిది కాదన్న సంగతి నాకు తెలుసు. కనీసం ఒక ఏడాది పాటు ఏ గొడవా లేకుండా జరిగిపోతే బాగుండునని ఎన్నోసార్లు అనుకున్నాను. ఆ తర్వాత అదే సర్దుకుంటుంది. అనసూయ నాతో ఎంతో పరిచయం వున్న స్నేహితురాల్లా మెలిగేది. ఆమెకున్న నేర్పు చూసి నేను జీవితంలో ముఖ్యమైన విషయంలో ఏ పొరపాటూ చేయలేదనిపించింది. అయితే కోడలి కొత్తదనం వారం రోజులకే ముగిసింది. మాటల సందర్భంలో ఓ రోజు అమ్మ సందు చూసుకుని గుంటూరు వారి సంబంధం సంగతి ప్రస్తావించింది.

"ఆ పిల్ల చాలా బావుంటుందిట కూడాను" అంది అనసూయ ముఖంలో దెబ్బతిన్న గుర్తుల కోసం. వెతుకుతూ. నా గుండెలు కొట్టు కున్నాయి. కాని అమ్మ ఆశలు నెరవేరలేదు.

"ఆ పిల్ల జాతకం గొప్పది కాదత్తయ్యా. అయితే మీ కోడలే అయ్యేది కదా!" అంది నవ్వుతూ. ఓడిపోయిన అమ్మ మొహం చూస్తే జాలేసింది.

"సారీ. అమ్మ అలా మాట్లాడకుండా వుండాల్సింది" అన్నాను ఆ రాత్రి.

"అమ్మో ఆవిడలా మాట్లాడకపోతే ఆశ్చర్యంతో గుండాగి చచ్చిపోయేదాన్ని కదూ" అంది నవ్వుతూ.

"ఈ పిల్లకి పప్పు కూడా సరిగ్గా రావే" ఎత్తి పొడిచింది అమ్మ - వత్తి పలుకుతూ ఓ రోజు అనసూయ కూరలో ఉప్ప మర్చిపోయినప్పుడు. ఆమె మొహంలో బాధ తాలూకు ఛాయలేమీ లేవు. అయినా

"నేనే ఉప్ప తగ్గించమన్నానమ్మా. డాక్టరు నీకు బీ.పీ. ఎక్కువగా వుందన్నాడు"

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

# బాబా చెప్పిన కథలు



ఒక్కొక్కసారి చెవులతో విన్నవే కాదు కళ్ళతో చూచినవి కూడా నిజాలు కావు అవి కూడా మారిపోతూ వుంటాయి. ఆ... యా...సమయాల్ని బట్టి అవే వస్తువులు, అవే మనుషులు అనేక రకాలుగా మారిపోతూ వుంటారు. అదంతా మన మనుస్సులోని భావం బట్టివుంటుంది. దీనికి ఉదాహరణగా బాబాగారు చెప్పిన ఓ కథను విందాం—

ఓ వూరిలో ఇద్దరు వర్తకులు వుండేవారు. వారు వ్యాపార నిమిత్తం గ్రామ గ్రామాలు కలిసి తిరుగుతూ వుండేవారు. మొదటి వర్తకుడు తనతో పాటు ఎక్కడికి వెళ్ళినా ఓ మెత్తటి బూరగ దూది దిండు పట్టుతో కుట్టినది తీసుకు వెలుతూ వుండేవాడు. అది లేనిదే ఆయనకు నిద్ర వుండదు. విశ్రాంతి వుండదు. రెండో వర్తకుడు కాస్త కాళ్ళ బాధ కలిగిన వాడు. ఆయన ఎక్కువగా వాటికి విశ్రాంతి కల్పించడానికి తనతో పాటు ఓ మంచి గుర్రాన్ని తీసుకు వెళుతూ వుండేవాడు. అది లేనిదే ఆయనకు నడక కుదరదు. అడుగు ముందుకు పడదు.

వీరిద్దరు ఓ రోజు ఓ గ్రామంలో ప్రవేశించారు. సత్రం ఎక్కడ వుందో వాకబు చేసి కనుక్కుంటున్నారు. ఈ లోగా ఆ గ్రామ ప్రజలు వూరికి కొత్తగా వచ్చిన ఈ కొత్త మొఖాలను నిశితంగా చూస్తున్నారు. గుర్రం మీద ఓ మనిషి. ఆ వెనుక పట్టు దిండు పట్టుకుని మరో వ్యక్తి. అందరూ ఎవరికి వారు మనస్సులో ఇలా తలచారు. ఆ ముందు కూర్చున్న వ్యక్తి యజమాని, ఆ వెనుకగా నడుస్తున్న వ్యక్తి అతగాడి సేవకుడు అని భావించారు. ఈ తలంపుతో ఎవరూ విభేదించలేదు.

తరువాత సత్రం వెతుక్కున్నారు. మన వర్తకద్వయం- నడచి నడచి అలిసిపోయిన మన వ్యాపారి తన పట్టు దిండును సత్రం స్తంభానికి ఆనించి వరండాలో ఇస్సో అంటూ విశ్రాంతి తీసుకుంటున్నాడు. గుర్రం మీద ధిలాసాగా వచ్చిన వ్యాపారి తన గుర్రాన్ని ఆ దగ్గరకు ఓ చెట్టు నీడన కట్టి దానికి దాణా మిగతా కార్యక్రమాలు చూస్తున్నాడు.

అప్పుడు మరి కొందరు ఆ వూరి గ్రామస్థులు వారిని చూడడం జరిగింది. వారి మనస్సులో ఏమి భావించారు? అరుగు మీద విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తి యజమానీ, అతగాడి సేవకుడు గుర్రానికి దాణా వేస్తున్న వాడుగా భావించాడు.

చూశారా మన కంటికి కనిపించిన అదే వస్తువులలో వారే వ్యక్తులు ఒకసారి అందరికి ఒక విధమైన భ్రమ మరోసారి మరో విధమైన భ్రమ కల్పించారు.

కనుక మనం కంటితో చూచినా తొందరపడి ఓ విషయంలో ఓ నిర్ణయానికి రాకూడదు. అదీ నీతి!

●

---

అన్నాను.

నాకు అబద్ధాలాడడం పెద్దగా అలవాటు లేదు. ఎవరి కంఠమో వింటున్నట్టుంది నాకే!

నన్నో పిచ్చి వెధవలా చూసింది అమ్మ.

"బాగానే వుంది సౌడభ్యం. కొంగున బంగారమే" అని ముక్తాయించింది. అనసూయ అటు అటువైపు తిరిగి నవ్విందని నాకు గట్టి అనుమానం.

"ఎందుకండీ? నా సంగతి నేను చూసుకుంటా కదా! పాపం మీకు అలవాటులేని ఔపోసన" ఎదురు నన్ను చివాట్లు వేసింది అనసూయ ఆ రాత్రి.

అది ఏం ఆనందమో నాకర్థం కాలేదు. అమ్మా, వనజా వీలున్నప్పుడల్లామా, వీలు చేసుకు మరీనూ అనసూయని ఏదో ఒకటి అంటుండేవాళ్ళు. నేను లేనప్పుడు ఎన్నంటున్నారో తెలీదు. ఒకరోజు ఆఫీస్ నుండి వచ్చాక ఇదే అడిగాను అనసూయని.

"అమ్మావాళ్ళు ఏమైనా అన్నారా?"

"మీకివేం బుద్ధులండీ? అమ్మో వదీ- చెల్లాయేమంది? ఈ చాడీలు వినడం మీకిదేం సరదా? మీకింతకన్నా మంచి ఆలోచనలు రావా?" అంది నా వంక ఓరగా చూస్తూ. ఆ చూపులో ఎన్ని మధురిమలో! మనుషుల మనస్తత్వాల్ని ఎత్తు నుంచి చూసే విద్య ఎంత మందికి వశం?

మర్నాడు పండగ. అమ్మతో చీరల ఇబ్బంది లేదు.

"ఇది నీకు- ఇది వదినకి" అంటూ అనసూయా, నేనూ బజారెళ్ళి కొనుక్కొచ్చిన చీరలు బయటకి తీశాను.

"అబ్బో పెళ్ళానికి మంచి చీరే తెచ్చుకున్నావే. పోన్లే ఇదైనా వదిన పెళ్ళివాడు పెట్టిన చీరకన్నా బానే వుంది" అంది వనజ. నేను ఆడపిల్లనై వుంటే ఏడ్చేసేవాణ్ణేమో.

"మీ పరధ్యానం మండినట్టే వుంది. ఈ చీర నాదీ. ఆ చీర వనజదీనూ" అంది అనసూయ, చీరలు అటుదిటు మార్చి. వనజ మొహంలో ఘోరంగా ఓడిపోయిన ఫీలింగ్. అయితే నాకూ ఓడిపోయినట్టే వుంది. అది అనసూయ కావాలని మోజుపడి కొనుక్కున్న చీర.

"ఎందుకలా చేశావ్?" అడిగాను అనసూయని ఆ తర్వాత.

"మీరు నా కోసం చీర కొన్నారన్న భావనే చాలు. అది కట్టుకోవడంవల్ల నాకెక్కువగా వచ్చి పెరిగేదేమీ లేదు."

"అనసూయా నిజం చెప్పు వాళ్ళిద్దరూ అనే మాటలు నీకు బాధ కలిగించడం లేదూ?"

"ఎంతమాత్రం లేదు. వుంటే మీతో చెప్పకోనూ"

"వింటుంటె నాకే అసహ్యంగా వుంది. నీకేం పట్టనట్టు ఎలా వుండగలుగుతున్నావ్?"

"నాకూ అన్నయ్యున్నాడు. మా వదిన గొప్పింటి బిడ్డా కాదు. మా అమ్మ మహర్షీ కాదు. మా అన్నయ్య మా వదిన్ని కాసేపు అనునయించడం, ఆ తర్వాత వాళ్ళిద్దరూ పోట్లాడుకోవడం - వదిన గింజుకోవడం నాకు అలవాటే"

"మీ అమ్మ మీ వదిన్ని అంటుంటే నువ్వేం చేసేదానివి?"

అనసూయ తలవంచుకుని

"నేనూ ఓ పుల్ల వేస్తుండేదాన్ని" అంది సిగ్గుపడుతూ.

ఆ సిగ్గులో కోటి వసంతాలు.. శతకోటి వెన్నెలలు. ఈ ప్రపంచానికి అందనంత ఎత్తులో నా ఎదురుగా అనసూయ.

■